


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 27-08-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 292 పేజీలు : 08 వెల : 1 రూపాయి



# పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే ఆర్థిక పురోగతి..

## ఏపీలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై బ్యాన్ ప్రకటించిన సీఎం జగన్

- సాగరతీరాన్ని పరిరక్షించేందుకు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ పార్లే ఫర్ ది ఓషన్స్‌తో ఒప్పందం
- ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ప్రభుత్వం, పార్లే ఫర్ ది ఓషన్స్ (ఎన్విరాన్‌మెంటల్ ఆర్గనైజేషన్) మధ్య అవగాహనా ఒప్పందం
- సీఎం సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకున్న పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్
- సీఎస్ వై.శ్రీలక్ష్మి, పార్లే సంస్థ ప్రతినిధి సిరిల్ గచ్ఛ్






విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక పురోగతి నాణేనికి రెండువైపులని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'పార్లే ఫర్ ది ఓషన్స్' సంస్థతో ఎంఓయూ సందర్భంగా.. ఆయన ప్రసంగించారు. ఈ వేదిక నుంచే ఏపీలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై బ్యాన్ ప్రకటించారాయన. శుక్రవారం ఉదయం కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి వరకూ.. ప్లాస్టిక్ వ్యర్థాలను క్లీన్ చేశారు వలంటీర్లు. ఈ సందర్భాన్ని ప్రస్తావిస్తూ.. ఇవాళ విశాఖలో ప్రపంచంలోనే అతిపెద్ద బీచ్ క్లీనింగ్ కార్యక్రమం జరిగిందని సీఎం జగన్ చెప్పారు. దాదాపు 76 టన్నుల ప్లాస్టిక్‌ను సముద్రం తీరం నుంచి తొలగించారు. భూమిపై 70 శాతం ఆక్సిజన్ సముద్రం నుంచే వస్తోంది. అందుకే సముద్రాన్ని కాపాడుకోవాలి. అలాగే ఏపీ తీరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిదీ అని ఆయన పిలుపు ఇచ్చారు. పార్లే సంస్థ సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను బయటకు తీస్తుంది. రీసైకిల్ చేసి పలు ఉత్పత్తులు తయారు తరువాయి 7లో..

## గొప్ప జడ్జిని కాకపోవచ్చు.. సామాన్యుడికీ న్యాయం అందించా : జస్టిస్ ఎన్వీ రమణ



న్యూఢిల్లీ: జీవితంలో తనకు విద్య నేర్పిన గురవులకు, స్ఫూర్తినిచ్చిన వారికి రుణపడి ఉంటానని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. సీజేఐ ఎన్వీరమణకు శుక్రవారం సుప్రీం కోర్టులో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్వీ రమణ ప్రసంగిస్తూ.. తన జీవితంలో ఎదురైన అనేక విషయాలను గుర్తు చేసుకున్నారు. 12 ఏళ్ల వయసులో తొలిసారి కరెంటు చూసినట్లు పేర్కొన్నారు. 17 ఏళ్లకు ట్రేడ్ యూనియన్‌కు నేతృత్వం వహించానని తెలిపారు. ఈ వృత్తిలో అనేక ఒడిదొడుకులు వస్తాయని తరువాయి 2లో..

## వారంలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుమతులు




దిల్లీ: కేంద్ర ఆర్థికశాఖతో 3గంటల పాటు చర్చించిన రాష్ట్ర బృందం సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపింది. విభజన హామీల అమలు, ఆర్థిక అంశాలపై జరిగిన ఈ భేటీలో మొత్తం 11 అంశాలపై చర్చ జరిగిందని ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. ప్రధానితో సీఎం జగన్ చర్చించిన అంశాలపై చర్చ జరిగిందన్నారు. రుణాల రెగ్యులరైజ్, తెలంగాణ నుంచి రావాల్సిన రూ.6,500 కోట్ల విద్యుత్ బకాయిలు, పోలవరం నిధులు, బోగాపురం ఎయిర్‌పోర్టు అనుమతులు సహా అన్ని అంశాలపై కేంద్ర అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. మరో వారం రోజుల్లో భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుమతులు రాబోతున్నాయని చెప్పారు. కొత్త జిల్లాలకు వైద్య కళాశాలలు మంజూరు చేయాలని కోరామన్నారు. కడప తరువాయి 2లో..

## సౌత్ కొరియాలో కిమ్.. ఏపీలో జగన్

### తెదేపా అధినేత చంద్రబాబు



కుప్పం: తెదేపా అధినేత చంద్రబాబు పర్యటన కుప్పం నియోజకవర్గంలో మూడోరోజు కొనసాగుతోంది. కుప్పం మండలం యానాదిపల్లిలో రచ్చబండ వద్ద చంద్రబాబుకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు గ్రామస్థులనుద్దేశించి ప్రసంగించారు.

"ఒకప్పుడు కుప్పంలో తరువాయి 2లో..

## 27న స్కూళ్లకు సెలవు

అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్కూళ్లకు ఈ నెల 27(నాలుగో శనివారం)ను సెలవు దినంగా పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఈ మేరకు కమిషనర్ కె.సురేష్‌కుమార్ గురువారం సర్క్యులర్ జారీ చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను పురస్కరించుకుని స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల కోసం ఆగస్టు 13వ తేదీ(రెండో శనివారం) నాడు రాష్ట్రంలోని అన్ని స్కూళ్లు, ఇతర విద్యాసంస్థలు పనిచేశాయి.సెలవు దినంలో స్కూళ్లు, ఇతర విద్యాసంస్థలు పనిచేసినందున దానికి ప్రత్యామ్నాయంగా 27వ తేదీని సెలవు దినంగా పరిగణించుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




## టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించే ప్రక్రియ వేగవంతం చేయండి

### - మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి శ్రీ లక్ష్మి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి శ్రీ లక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సి డిఎంఏ ప్రవీణ్ కుమార్, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జివిఎంసి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి, వారిరువురూ రివ్యూ చేస్తూ నగరంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధి దారులకు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇప్పటికే పూర్తి అయిన గృహాలకు బ్యాంకు లోన్లు, రిజిస్ట్రేషన్ లు చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు వారికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అధికారులను ఆదేశించారు. నిర్మాణ దశలో ఉన్న గృహాల పనులను వేగవంతం చేయడంతో పాటూ మౌళిక వసతులు కల్పించే పనులను చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం తరువాయి 2లో..

# రోడ్డు మరమ్మతులకు,వాటర్ పైప్ లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన గంకల కవిత అప్పారావు

*- మంచి నీటి పైప్‌లైన్ పనులను నేరుగా సమీక్షించిన గంకల*



కంచరపాలెం(విజయభాను న్యూస్): ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో రోడ్డు మరమ్మతులకు,వాటర్ పైప్ లైన్ ఏర్పాటుకు 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు గురువారం నాడు శంకుస్థాపన చేశారు.వార్డులో గల శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో నెలకొన్న వీధిరోడ్డు మరమ్మతులకు,వాటర్ పైప్ లైన్ మరమ్మతులు పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డులో రోడ్డు మరమ్మతులకు,వాటర్ పైప్ లైన్ ల పిర్యాదు పై వార్డులో సమస్యను పరిష్కరించడం అయిందని గంకల అన్నారు.ఈ సందర్బంగా ఉదయం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన పనులు చెప్పటి నేరుగా సమీక్షించారు.ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ ఎన్నో రోజులు నుంచి వాటర్ పైప్ లైన్ కోసం తవ్విన గోతులు పుడ్చకుండా ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని సమస్య పరిష్కారం చేయమని ఫిర్యాదు అందిందని తక్షణమే సంబంధిత అధికారులతో సంప్రదించి పనులు చేపట్టడం,జరిగిందని ప్రస్తుత వర్షాకాలంలో విషజ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పరిసరాల పరిశుభ్రత జ్వరాల పై ఆయన ప్రజలను అడిగి తెలుసుకున్నారు.వార్డ్ అభివృద్ధి విషయంలో గంకల కవిత అప్పారావు తీరు పట్ల ప్రజలు హర్షాతిరేకాలు అందించారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన



మధురవాడ (విజయభాను న్యూస్) : మథర్ థెరిస్సా112వ జయంతిని సందర్భంగా ఆర్.ఎస్.ఎ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైన్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో శుక్రవారం మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధురవాడ ప్రైమరీ హెల్త్ సెంటర్ (పి.హెచ్.సి)వైద్య అధికారిని డాక్టర్ ప్రశాంతి,మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కా శ్రీధర్ హాజరై కార్యక్రమమును ప్రారంభించారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మథర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని,రక్తదానం వలన మరో ప్రాణాన్ని కాపాడేవారవుతారని అన్నారు. స్వచ్ఛందంగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావడం గొప్ప విషయమని కొనియాడారు.18 నుంచి 55 సం మధ్యఉన్నవారు రక్తదానికి అర్హులని అన్నారు. మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కా శ్రీధర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఆదర్శంగా తీసుకొని యువత చెడు మార్గాలను వీడి, సన్మార్గంలో ప్రయాణించాలని కోరారు. లైన్స్ బ్లడ్ బ్యాంకు మరియు ఆర్.ఎస్.ఎ సంయుక్తంగా ఏర్పాటు చేసిన శిబిరంలో 62 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సునీల్ కుమార్ పోలిమాటి,చీప్ పాట్రాన్ వాసం సంతోష్ కుమార్(మాస్టర్ మణి) బుజ్జి ప్రసాద్, జీలకర్ర గణేష్, పెంకి దయానంద్, సురేష్. కెల్లాచిన్న, శశి యాదవ్,బాలుపాత్రో అప్పలరెడ్డి,శివారెడ్డి, నరేంద్ర, మనీకుట్టన్, మురళి, ఆలీ, దావీదు, ఎం రాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పిల్లలకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు వితరణ




మధురవాడ (విజయభాను న్యూస్) : కులమతాలకు అతీతంగా సమాజసేవలో మదర్ ధెరిసా ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఫ్రెండ్స్ వనిత వాకర్స్ క్లబ్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. నోబెల్ గ్రహీత మదర్ ధెరిసా జయంతి సందర్భంగా శుక్రవారం మహా విశాఖ 6 వార్డు పరిధి పీఎం పాలెం లోగల లక్ష్మీవాణి పాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు సుమారు ఐదు వేల రూపాయలు విలువగల జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, కథల పుస్తకాలు, పెన్నులు, పెన్సిలు తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పుష్పలత, ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, రాజేశ్వరి, సహాయ కార్యదర్శి జ్యోతి, సత్యవతి, ఇందిరరావు, ఉషాదొర, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ శాస్త్రానికి పెరుగుతున్న ప్రాధాన్యత

**గీతం అవగాహన తరగతులలో డాక్టర్ సరిత**

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :

వస్తు వినియోగం పెరగడం, పరిశ్రమలు, వాహనాల వినియోగంతో కాలుష్య సంబంధ అంశాలకు ముఖ్యంగా పర్యావరణ శాస్త్రానికి ప్రాధాన్యత పెరుగుతోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ వి.సరిత పర్కొన్నారు. నూతన విద్యార్థులకు శుక్రవారం తేది: 26-08-2022న నిర్వహించిన అవగాహన తరగతులలో అమె ప్రసంగించారు. పర్యావరణ శాస్త్రానికి, నిపుణులకు గల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని బిఎస్సీ, ఎమ్మెస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోర్సులను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో నిర్వహింస్తున్నామని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ఐబిఎమ్, విప్రో సహ పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో అవకాశాలు సాధించారని వెల్లడించారు. విద్యార్థులు కోర్సు లక్ష్యాలను అర్థం చేసుకుని ఉన్నతస్థానాలకు ఎదగాలని సూచించారు.

# మదర్‌థెరిస్సాకు గీతం ఘన నివాళి



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :

మదర్‌థెరిస్సా 112వ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఘన నివాళులు అర్పించింది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం దంత వైద్య కళాశాల మరియు ఆస్పత్రి ఆవరణంలోని మదర్‌థెరిస్సా విగ్రహం వద్ద శుక్రవారం తేది: 26-08-2022 న జరిగిన కార్యక్రమంలో గీతం దంత వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సీతారామరాజు ముఖ్యఅతిధిగా హాజరై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. సేవా భావంతో అన్ని వర్గాల వారిని సమ దృష్టితో ఆదరించిన మదర్‌థెరిస్సా జీవితం తరతరాలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. సమాజంలో మానవ సంబంధాలను పెంచడానికి మదర్‌థెరిస్సా వంటి ఆదర్శమూర్తుల అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రవిశంకర్, డాక్టర్ కె.వి.ప్రభాకరరావు, సీనియర్ డాక్టర్‌లు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**మొదటి పేజీ తరువాయి**

# టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందించే ప్రక్రియ వేగవంతం చేయండి

ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) లో భాగంగా చెత్త తరలించే వాహనాలు మన నగరానికి కేటాయించామని, వాటి ద్వారా ఎప్పటికప్పుడు చెత్త కాపులుప్పడ దంపింగు యార్డుకు తరలించాలని, ప్రతీ ఇంటికి చెత్త తరలించే వాహనం వెళ్ళాలని, చెత్త వాహనం రాలేదని ఫిర్యాదులు రాకూడదని తెలిపారు. యూజర్ చార్జీలు చాలా మందకొడిగా వసూలు అవుచున్నాయన్నారు. వాటి వసూలు 100 శాతం కు పెంచాలని అధికారులను ఆదేశించారు.ఆర్ఎఫ్ఐ ట్యాగ్స్ శాతం చాల తక్కువగా ఉన్నది, దానిపై దృష్టి సారించి ప్రతి ఇంటిని ట్యాగ్ చెయ్యాలని తెలిపారు. రీసర్వే ప్రోగ్రాం ప్లాన్ ప్రకారం చేసుకొని, రీసర్వే చేయించాలని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించి వ్యర్థాలు నగరంలో ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పూర్తైన టిడ్కో గృహాల లబ్దిదారులకు రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్స్ ఇప్పించడం జరిగిందని, ఇటీవల నిర్మించిన గృహాలకు మాత్రమె బ్యాంకు ఋణాలు మంజూరు చేయవలసి వుందని, అందుకు బ్యాంకు అధికారులతో మాట్లాడి వాటి ప్రక్రియ వేగవంతం చేస్తున్నామని, పూర్తైన టిడ్కో గృహాలకు మౌళిక వసతులు కల్పించాలని తెలిపారు.

క్లాప్ వాహానాల ద్వారా చెత్త సేకరించడం జరుగుతుందని, ప్రతి వాహనానికి జీపీస్ సిస్టం ద్వారా ఆ వాహనం ఎన్ని ట్రిప్పులు వేసినవి, ఎంత చెత్తను తరలిసున్నారో పరిశీలిస్తున్నామని, యూజర్ చార్జీల కూడా వసూలు వేగవంతం చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ కొరియాలో కిమ్.. ఏపీలో జగన్

కనీస సౌకర్యాలు ఉండేవి కావు. తెదేపా పాలనలో అభివృద్ధి పనులు చేస్తూ వచ్చాం. విద్య, మౌలిక సదుపాయాలు కల్పించాం. మారుమూల గ్రామాల పిల్లలు సైతం ఉన్నత ఉద్యోగాలలో ఉండటం సంతోషం కలిగిస్తోంది. నార్త్ కొరియాలో కిమ్ ఉన్నట్టు మనకు ఇక్కడ జగన్ ఉన్నారు. మనపై దాడి చేసి మనపైనే కేసులు పెడుతున్నారు. నేను కుప్పం రాకూడదనే వైకాపా ప్రయత్నాలు. అందుకే మన క్యాడర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారు. అన్నం పెడుతుంటే కూడా దాడులు చెయ్యడం ఏంటి? పోలీసులు నిన్న కుప్పంలో రౌడీల్లా వ్యవహరించారు. 22ఏళ్ల తెదేపా హయాంలో ఇలా చేసి ఉంటే ఏం చేసేవాళ్లు? వచ్చే ఎన్నికల్లో మళ్లీ తెదేపా వస్తుంది.. అందులో అనుమానమే లేదు. పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. ఉన్మాది చెప్పాడని పోలీసులు పనిచెయ్యకూడదు. మొన్నటి వరకు కుప్పంలో చిన్న గొడవ చేయాలంటే భయపడేవాళ్లు. ఇప్పుడు ఇతర ప్రాంతాల నుంచి రౌడీలను తీసుకొచ్చి గొడవలు చేస్తున్నారు. వైకాపా తుమ్మితే ఊడే ముక్కు.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# గొప్ప జడ్జిని కాకపోవచ్చు.. సామాన్యుడికీ న్యాయం అందించా

న్యాయవాదులు గ్రహించాలని సూచించారు. కనీస వసతులు లేని గ్రామం నుంచి తన ప్రస్థానం మొదలైందని, వృత్తి పరంగా జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నానని తెలిపారు.. తాను గొప్ప జడ్జీని కాకపోవచ్చు కానీ, సామాన్యుడికి న్యాయం అందించడానికి కృషి చేశానని సీజేఐ ఎన్వీ రమణ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ.. సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తిగా విశేష సేవలు అందించారు. 13ఏళ్లపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా రమణ పనిచేశారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎదిగారు. 2021 ఏప్రిల్ 24 నుంచి సీజేఐగా ఎన్వీ రమణ కొనసాగుతున్నారు. కాగా, రేపు 49వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ యూయూ లలిత్ ప్రమాణ స్వీకారంచేయనున్నారు. రాష్ట్రపతి భవన్?లో జస్టిస్ యూయూ లలిత్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఇక, యూయూ లలిత్ రెండు నెలల 12 రోజుల పాటు సీజేఐగా పదవిలో కొనసాగనున్నారు. నవంబర్ 8తో ఆయన పదవీకాలం ముగుస్తుంది.

# వారంలో భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుమతులు

స్టీల్‌ప్లాంట్‌కు గనుల కేటాయింపు గురించి అడిగామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే పోలవరం ఆలస్యమవుతోందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.



*విశాఖ సముద్రతీర స్వచ్ఛత,ప్లాస్టిక్ రహిత నదీ జలాల అంశంపై పార్లే ఫర్ ది ఓషన్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం పార్లే ఫర్ ది ఓషన్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ కార్యక్రమం మరియు మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇచ్చిన విద్యార్థులకు ధృవపత్రాలను అందించిన కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు*

# మదర్ థెరిసా జయంతి వేడుకలు




అచ్యుతాపురం (విజయాభాను న్యూస్) : స్థానిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం లంకెలపాలెం ఫార్మాసిటీ కాలనీకి చెందిన మదర్ థెరిసా సేవా సంఘం స్థానిక వికలాంగుల ఆశ్రమం పాఠశాలలో విద్యార్థులు , ఉపాధ్యాయులతో మదర్ థెరిసా జయంతి వేడుకలు నిర్వహించారు . గత 12 సంవత్సరములుగా ఎంతో ఆహ్లాదకరంగా నిర్వహింస్తున్నట్లు వారు తెలిపారు . అనంతరం జాతీయ అవార్డు గ్రహీత శ్రీ పి ఎస్ టి పట్నాయక్ చేస్తున్న సేవా కార్యక్రమాలను మోహన్ యూత్ సభ్యులందరూ కొనియాడుతూ పట్నాయక్ చేతులు మీదుగా కేక్ కటింగ్ చేయించి అనంతరం పూలమాలతో సత్కరించారు . ఆశ్రమ విద్యార్థులకు టవల్స్ పెన్నులు , సబ్బులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆర్క్ స్వచ్ఛంద సేవా సంఘం వ్యవస్థాపకులు , విశాఖ జిల్లా స్వచ్ఛంద సేవా సంఘాల వారు పాల్గొన్నారు .

# కిడ్స్ రన్ వే షో ప్రీ ఫైనల్ లో అదరగొట్టిన కిడ్స్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): వీరుమామ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 న జరగనున్న కిడ్స్ రన్ వే షో ప్రీ ఫైనలా పోటీలు చిత్రాలయ మాల్ లో షైన్ ట్రైన్ రేస్తో లో అద్భుతంగా జరిగాయి, అంతర్జాతీయ పజంట్ కోచ్ ప్రిన్స్ ఆధ్వర్యంలో చిన్నారులు రాంప్ పై అదరగొట్టారు. యుపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఉపేంద్ర, ఫార్చ్యూన్ ఇన్ఫ్రా బాబు , చాందిని అతిధులుగా పాల్గొన్నారు.

రాక్ సింగర్ మరియు కిడ్స్ రన్ వే షో మెగా ఫైనల్ సెప్టెంబర్ 10 న అల్లూరి విజ్ఞాన కేంద్రం లో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# బీచ్ క్లీనింగ్ లో పివిఎస్ ట్రస్ట్ శ్రమదానం



గాజువాక (విజయభాను న్యూస్): పర్యా వరణ పరిరక్షణే లక్ష్యంగా పర్యాటక నగరం విశాఖలో జివిఎంసి ప్రతిష్టాత్మకంగా శుక్ర వారం చేపట్టిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పివిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొని సముద్ర తీరాన్ని శుభ్రం చేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు, జివిఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ ఆద్వర్యంలో ర్యాలీగా వెళ్లి సముద్రతీరంలోని చెత్తాచెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా పివి సురేష్ మాట్లాడుతూ సుందర నగరంగా పర్యాటకుల స్వర్గధామంగా విరాజిల్లుతున్న విశాఖ సాగరతీరాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న ఆలోచనతో జివిఎంసి పాలనావిభాగం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై సాగరతీర అందాలను పరిరక్షించటంలో తమవంతు బాధ్యతను నిర్వహించామని అన్నారు. తమ ట్రస్టు అద్వర్యంలోనూ భవిష్యత్తులో నగరం లోని ఇతర సాగరతీరాలలోనూ వ్యర్ధాలను తొలగించ నున్నామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తిప్పల వంశీ, గుడివాడ అనూషలతీశ్, రాజాన రామారావు, మహమ్మద్ ఇమ్రాన్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత మదర్ థెరిసా

### బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత మదర్ థెరిసా అని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సెయింట్ మదర్ థెరిసా జయంతి వేడుకలు సంఘం నూతన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మదర్ థెరెసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ మదర్ థెరిసా తన జీవితంలో అరవై ఏళ్లకు పైగా కలకత్తా మురికివాడల్లోని పేదవారికి సేవ చేస్తూనే గడిపారన్నారు.ఆమె సేవలకార్యక్రమాలను అందరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజఅభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.రామ్‌కుమార్, అన్నపూర్ణ, పి.సత్యనారాయణ ఆచారి, కె.రాధ, డి.రాందేవ్, రాంబాబు తదితరులు పాల్గొని మదర్ థెరిసాకు నివాళులు అర్పించారు.

## ఘనంగా కేథరిన్ విద్యాసంస్థలు అధినేత రతన్ రాజు జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : (విజయ భాను న్యూస్) కేథరిన్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు అర్ బి రతన్ రాజు రాయ్ మాట్లా డుతూ నేను చిన్నప్పటి నుండి చాలా కష్టపడి పైకి వచ్చాననీ దేవుని కృప వలన ఈ విద్యా సంస్థలు నెలకొలిపి వేల మందికి చదువును చెప్పె స్థితికి ఎదిగాననీ చెప్పారు. 80 వ జన్మదిన వేడుకలు భీమిలీ మండలం మూల కుద్దు లో ఉన్న కేథరిన్ విద్యాలయం ప్రాంగణంలో కేథరిన్ విద్యా సంస్థల డైరెక్టర్ అలీవర్ ఆర్ రాయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలీవర్ రాయ్ మాట్లాడుతూ తన తండ్రి చిన్నతనంలోనే ఎన్నో కష్టాలు అనుభవించి తన కాళ్ళపై తాను బ్రతకాలనే కోరిక తో తను ఈ సంస్థను ఏర్పాటు చేసారనీ తెలిపారు. ఇక్కడ ఉన్న విద్యార్థు లును ఉన్నతి శిఖ రాలు చేరుకోవాలనే ఉద్దేశ్యంతో నే కెథరిన్ సంస్థ స్థాపించారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు, సిఐటియు నాయకులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు, అప్పల నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శైలేందర్ రెడ్డి, వైకాపా నాయకులు అక్కరమాని రామానాయుడు, కేథరిన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధిలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ పూజలు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపం నందు శ్రీ వరలక్ష్మీ దేవి సామూహిక వ్రతములు అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో గర్భాలయంలో ఉన్న శ్రీ స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ తోడ్కొని వచ్చి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ వేదికపై ఉన్న సింహాసనం పై ఆశీనులు గావించారు.అనంతరం సర్వాంగ సుందరంగా అలంకరించిన వరలక్ష్మి దేవి అమ్మవారిని ఆశీనులు గావించి ముందుగా శ్రీ స్వామి, అమ్మవార్లకు విఘ్నేశ్వరుని పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు.

అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.సత్య నారాయణమూర్తి జ్యోతి ప్రజ్వలన గావించి సామూహిక వ్రతాలు ప్రారంభించారు.

అనంతరం వరలక్ష్మి దేవి పూజల్లో పాల్గొన్న మహిళలకు జాకెట్ ముక్క,వరలక్ష్మి దేవి అమ్మవారి రాగి రూపు,శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.



### ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికిన వైసీపీ యువ నాయకుడు ద్రోణంరాజు శ్రీవాత్సవ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైసీపీ యువ నాయకుడు ద్రోణంరాజు శ్రీవాత్సవ మర్యాద పూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీవాత్సవ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధిస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన చారిత్రాత్మకమన్నారు. సముద్రం లో ప్లాస్టిక్ వ్యర్థాలను వెలికి తీసేలా స్వచ్ఛంద సంస్థ పార్లే ఫర్ ది ఓషన్స్తో ఒప్పందం కుదుర్చుకుని సాగర తీరాన్ని పరి రక్షించేందుకు తీసుకున్న నిర్ణయంతో ఎన్నో సముద్ర జీవులు మనుగడ సాగిస్తాయని శ్రీవాత్సవ అభిప్రాయ పడ్డారు.

## ప్లాస్టిక్ ను నిషేధించడం చారిత్రాత్మకం

### - ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్లాస్టిక్ నిషేధించడం ఒక చరిత్ర ఘ ట్టమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ అన్నారు. ఇది పర్యావరణానికి చాలా మేలు చేస్తుం దని ఇటువంటి మంచి నిర్ణయాన్ని తీసుకున్న సీఎం గారికి పర్యావరణాన్ని కాపాడాలని దృఢ సంకల్పం ఉన్న ప్రతి వ్యక్తి తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

ఇంతటితో ఆగకుండా ప్లాస్టిక్ కంపెనీల మీద కూడా నిషేధాన్ని విధిస్తే మంచిదని అప్పుడు పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ వాడకాన్ని ఆపగలమని అన్నారు.

అంతే కాకుండా పరిమిషన్ లేకుండా ప్లాస్టిక్ ని తయారు చేసే వాటి మీద కూడా దృష్టి పెట్టాలని అప్పుడే పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం లో అనుకున్న గమ్యానికి ఏపీ చేరగలదని కె.వి రమణ అన్నారు.

### వినాయక మండపాలు ఏర్పాటు కు

# పోలీస్ అనుమతులు తప్పనిసరి



సబ్బవరం (విజయభాను న్యూస్) : సబ్బవరంలో ఈ నెల 31న జరుగనున్న వినాయక చవితిపండగ పురస్కరించుకుని ఎస్.పి.గౌతమ్ శాలిని ఆదేశాలు మేరకు సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో వినాయక పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందవలెనని సబ్బవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగనాథం శుక్రవారం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. వినాయక మండపాలు ఏర్పాటు అనుమతి కొరకు సబ్బవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి దరఖాస్తులు సమర్పించాలి. సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించిన మీదట అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. ప్రతి సంవత్సరం మాదిరిగా పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ శాఖ నుండి ముందుగా పొందిన అనుమతి పత్రాలతో పాటు అన్ని వివరాలు పొందుపరిచిన అర్జీని అందించాలి.పండుగ రోజు నుండి జరిగే ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మరియు ప్రమాదాలు జరుగకుండా మరియు ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ క్రింది తెలియజేసిన కొన్ని నియమ నిబంధనలు మరియు భద్రతా చర్యలను ఉత్సవ నిర్వాహకులు పాటించాలని తెలియజేస్తున్నారు.

నియమ నిబంధనలు, ముందస్తు జాగ్రత్తలు:

1.వినాయక "విగ్రహ ప్రతిష్ఠవినాయక "విగ్రహ ప్రతిష్ఠకమీటీ వారు తప్పని సరిగామీ సేవ లో దరఖాస్తు చేయాలి. పర్-డే 100/- చలానా కట్టవలెను. చలనతో పాటు పరవాడ డి.ఎస్.పికి దరఖాస్తు చేయాలి,ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి,3విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య. నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలన్నారు.

## వరినారు మళ్ళలో పాముపొడ తెగులు గుర్తింపు



సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని అమృతపురం, తవ్వవాని పాలెం గ్రామాల్లో వరినారు మళ్లను ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పరిశీలించి పాముపొడ తెగులు ఉన్నట్లు గుర్తించారని స్థానిక వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డా.బి.భవాని, డా. డి. ఉమామహేశ్వరరావు, డా.బి.శ్రీహరిరావు లు వరినారు మళ్లను పరిశీలించి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెక్సకొనజోల్ లీటర్ కు 2మి. గ్రా చొప్పున, ప్రొపికొనజోల్ లీటర్ కు ఒక మి.లీ చొప్పున పిచికారీ చేయాలన్నారు. అలాగే సిఫారసు మేరకు పోటాష్ ఎరువులు వినియోగించాలన్నారు. వరి నాట్లువేసే ముందు వరి నారు చిగుళ్ళను తుంచి వేయాలన్నారు. దీని వలన మొక్క పెరుగుదల తో పాటు కాండం తొలుచు పరుగును నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### మిలియన్ మార్చ్‌కు వెళితే క్రిమినల్ కేసులు

మాకవరపాలెం(విజయభాను న్యూస్) : సెప్టెంబర్ 1వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లరాదంటూ స్థానిక పోలీసులు ఉపాధ్యాయ సంఘాల నాయకులకు నోటీసులు జారీ చేశారు. మండలంలో కొత్తపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్‌టియు మండల అధ్యక్షులు కోసూరు రాము, జిల్లా కార్యదర్శి త్రిమూర్తులు, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఏపిటిఎఫ్ మండల అధ్యక్షుడు నిద్ర శ్రీరామ్మూర్తి, మండల సెక్రటరీ చక్రవర్తిలకు స్థానిక పోలీసులు నోటీసులు అందజేశారు. సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడ మిలియన్ మార్చ్‌కు వెళితే నోటీసు ఆధారంగా క్రిమినల్ చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

### 28న పైలా జన్మదిన వేడుకలును జయప్రదం చేయండి నాయకులు, కార్యకర్తలుకు సిరపురపు పిలుపు



పరవాడ : పరవాడ వై.సి.పి కార్యాలయం వద్ద రాష్ట్ర సి. ఈ.సి సభ్యులు, పరవాడ ఎం.పి.టి.సి సభ్యులు పైలా శ్రీనివాసరావు జన్మ దిన వేడుకలు ఈ నెల 28ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని పరవాడ సర్పంచ్ సిర పురపు అప్పలనాయుడు తెలిపారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం లో మదర్ థెరిసా జన్మదిన వేడుకలు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మొథెర్ థెరిసా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్.సిద్దార్థ కుమార్ చెప్పారు.ఆసుపత్రి ఆవరణలో ఉన్న మదర్ థెరిసా విగ్రహంవై.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కులిడి.సురేషబాబు ముఖ్య అతిధి గా హాజరై.మదర్ థెరిసా విగ్రహానికి డాక్టర్స్ సురేషబాబు పులాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సురేషబాబు మాట్లాడుతూ మదర్ థెరిసా ప్రపంచానికి ,మన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.డాక్టర్ సిద్దార్థ కుమార్ మాట్లాడుతూ ప్రేమ,దయ,జాలి ప్రతి ఒక్కరి లో ఉండాలని మన ఆసుపత్రి సిబ్బంది అంతా ఇంకా మంచి సేవలు పేద రోగులకు అందించాలని కోరారు..ఈ సందర్భంగా ట్రస్ట్ ద్వారా మంచి సేవలు అందిస్తున్న డాక్టర్స్ అంతా శాలువా బొకే తో సత్కరించారు.తన అమూల్యమైన సేవలు ఆసుపత్రికి అందిస్తున్న డాక్టర్ .కనకదుర్గ ని శాలువా,బొకే లతో సత్కరించారు.ఈ సమావేశంలో డాక్టర్ మమత..హెడ్ నర్స్ రమణమ్మ, అప్పలా చారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బై ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.



## చొక్కాకుల దంపతులకు సీఎం జగన్ ఆత్మీయ పలకరింపు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : విశాఖపట్నం తీర ప్రాంతాన్ని పరి రక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు పార్లే ఫర్ ది ఓషన్స్ ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునేందుకు విశాఖపట్నం విచ్చేసిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో మర్యాదపూర్వకంగా కలిసిన వికెపిసిపిఐఆర్ (యుడిఎ) చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు దంపతులు. చొక్కాలను చూసిన వెంటనే సీఎం జగన్ వెంకట రావు అన్నా అంటూ ఆత్మీయంగా పలకరించారు.



విశాఖపట్నం ఏయూ కన్వెన్షన్ సెంటర్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి











## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం గన్నవరం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ కు ఉదయం 09.50 గంటలకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి తో పాటు విమానంలో రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు బొత్స సత్యనారాయణ ఉన్నారు. విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో ఉపముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు విడదల రజిని, ఐటి, పారిశ్రామిక శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జె. సుభద్ర, కార్పొరేషన్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, చోడవరం, భీమిలి శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున, నగర పోలీసు కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్, ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ తదితరులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనటానికి బయలుదేరి వెళ్లారు.













## డియస్‌పి శ్రీనువాసురావును కలిసిన వైసీపీ శ్రేణులు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ పోలీస్ సబ్ డివిజన్ డియస్‌పి శ్రీనువాసు రావుని శుక్రవారం పరవాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు వైస్ ఎంపీపీ బందం నగేష్, గోర్లివానిపాలెం సర్పంచ్ గోర్లి గోపి, బుగిడి రామ గోవింద, చిప్పాడ రామారావు మరియు సాలపు శ్రీనివాసురావు తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి

మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము దుశాలువాతో ఘనంగా సత్కరించారు.

## టీడీపీ ఆధ్వర్యంలో మదర్ థెరీసా జయంతి



భీమునిపట్నం (విజయభాను న్యూస్): సేవా కార్యక్రమంలో తనకంటూ ప్రత్యేకమైన ఒడవడికను అవలంభించి విశిష్ట సేవలందించిన గొప్ప ఆదర్శమూర్తి మథర్ తెరీసా అని టి డీ పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు. మథర్ తెరీసా 112వ జయంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు టి ఫీ పి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భీమిలి బీచ్ లో ఉన్న మథర్ థెరీసా విగ్రహానికి గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర కుమార్ పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం నూకరాజు మాట్లాడుతూ కలకత్తా లో 1950వ సంవత్సరం లో మిషనరీస్ ఆప్ చారిటీ అనే సంస్థను స్థాపించి ఎన్నో రకాలుగా ఈ దేశానికి సేవలందించారని అన్నారు. ప్రత్యేకంగా మురికి వాడలను దత్తత తీసుకొని కుష్ఠ రోగుల భాగుకోసం అనేక రకాలుగా సేవలందించారని, ఆమె చేసిన సేవలకు గాను దేశ అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని తెలిపారు. నేడు ప్రతీ ఒక్కరూ మథర్ థెరీసా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మెలగాలని భావిభారత పౌరులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టి డీ పి నాయ కులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వర రావు, కె. ఎస్. ఆర్. కృష్ణారావు, కాసరపు ఎల్లజీ, కొక్కిరి అప్పన్న, సంకురు బుక్త జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజలు మనిషి పైలా జన్మదిన వేడుకులు



పరవాడ (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాజకీయం లో అలుపెరగని పోరాట యోధుడు, నిత్య కృశివలుడు అయినటు వంటి మాజీ ఎంపీపీ ,మాజీ జెడ్పీటీసీ గా పలు రకాల పదవి భాద్యతలు చేపట్టినటు వంటి పైలా.జగన్నాధం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు సమక్షం లో జికె కాంప్లెక్స్ వద్ద కేక్ కటింగ్ మరీయు భారీ మందుగుండు కార్యక్రమం చెయ్యడం జరిగింది.అనంతరము అయన మాట్లడుతూ ప్రజలు మనిషి మాజీ ఎంపిపీ పైల జగన్నాధ రావూ అని కొనియాడారు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధి గా మాసవరపు అప్పల నాయుడు, అట్ట.సన్యశీ అప్పారావు, గొర్లే.కనకరావు, బోండా.సన్ని దేముడు , వియ్యపు చిన్న , శ్రీరామమూర్తి, కొండలరావు, వాసు, రాజుల నాయుడు, వేచలపు. కనకరావు , పైలా.బుజ్జి,పి.సన్యాశి నాయుడు, పైలా.చిన అక్కు నాయుడు, పైలా.కృష్ణ, వర్రి.చంద్రశేఖర్, గండి.మహేష్, స్టిక్కరింగ్ రామారావు ,గుదే.శైలజ తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 1న మండల సమావేశం

దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : సెప్టెంబర్ 1న ప్రజా పరిషత్ మండల సర్వసభ్య సమావేశం జరుగుతున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో జి. వి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కిలపర్తి రాజేశ్వరి అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ సమావేశానికి జడ్పిటిసి కర్రీ సత్యం తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. వివిధ శాఖల అధికారులు శాఖల వారీగా సమాచారాన్ని తీసుకురావాలని ఆయన ఈ ప్రకటనలో కోరారు.

## ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాల కోసం గడువు సెప్టెంబర్ 09

విశాఖపట్నం (విజయభాను న్యూస్ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జూలై 2022 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతో పాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాలకోసం గడువును సెప్టెంబర్ 09 వ తారీఖు వరకూ పెంచింది. విశ్వ విద్యాలయం అందిస్తోన్న అన్ని సర్టిఫికెట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, మరియు అన్ని పీజీ కోర్సులలో ప్రవేశాలు సెప్టెంబర్ 09 వరకూ లభిస్తాయి. ఈ విద్యా సంవత్సరానికి గానూ ఇగ్నో అనేక రంగాలలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచే కొత్త కోర్సులను ఇగ్నో అందిస్తోంది. ఈ అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు. https://ignouadmission.samarth.edu.in అన్ని కోర్సులలో ప్రవేశాలకు గడువుతేదీ సెప్టెంబర్ 09, 2022. విశాఖపట్నం ప్రాంతీయకేంద్రం పరిధిలోని 11 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుంది. ప్రవేశాలన్నీ ఆన్లైన్ విధానంద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కోర్సులలో ఎస్ సి., ఎస్.టి. విద్యార్థులకోసం పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వ విద్యాలయం కల్పిస్తోంది. మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

**గడువు తేదీ 09.09.2022**
**డా. గోనిపాటి ధర్మారావు**
**ప్రాంతీయ సంచాలకులు**



పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న సంచలన నిర్ణయం పట్ల మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఆనందం వ్యక్తం చేసారు.శ ుక్రవారం విశాఖ పర్యటనకు వచ్చిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మీడియాతో బాలరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధిస్తూ,గుడ్డలతో చేసిన ఫ్లెక్సీలకు మాత్రమే అనుమతి అని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన చారిత్రాత్మకమన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని బాలరాజు చెప్పారు.గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు.అనేక సంక్షేమ పథకాలతో జనరంజక పాలన సాగిస్తూ తండ్రి రాజశేఖర రెడ్డిని మరపిస్తున్నారని బాలరాజు కొనియాడారు.

## వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఎరువులు వాడండి



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు ప్రతి రైతు ఎరువులు వాడాలని దీనివలన రైతు కి అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్త,, డాక్టర్, డి ఆదిలక్ష్మి తెలిపారు. మండలంలోని మారేపల్లి పంచాయతీలో శుక్రవారం వ్యవసాయ శాఖ బృందం రైతులు వేసిన వరి పొలాలను, చెరుకు తోటలను పరిశీలన చేసి రైతుకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వరిలో పొటాస్ ఏరువు దమ్ములో 20 కేజీలు పొట్ట దశలో 15 లేక 20 కేజీలు ఎరువు వేసుకోవాలని తెలిపారు. చెరుకు పంటలు పరిశీలనలో కాండం తొలుచు పురుగు ఆశించిన పొలానికి నివారణ మోనోక్రోటో పాస్ అనే మందు 320 లీటర్లు మందులు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలంలో పిచికారి తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త వి చంద్రశేఖర్ జిల్లా వనరుల కేంద్రం, (డి ఆర్ సి) వ్యవసాయ అధికారి పి,,విజేత, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎల్ వై కాంతమ్మ, ఏఈఓ, ఎస్.కిరణ్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పంచదార్ల పంచాయతీ శివారు అప్పల రాయుడుపాలెంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ) ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, కో ఆప్షన్ జెడ్పిటిసి నర్మాల కుమార్ , అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, వైసీపీ నాయకులు తోట వెంకటేష్, కొమ్మోజు ఈశ్వరరావు నియోజవర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తకు నిప్పు - వ్యాపిస్తున్న పొగ

## అవస్థలు పడుతున్న వాహనదారులు



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : చెత్తకు నిప్పు పెట్టడంతో దాని ద్వారా వచ్చే పొగ ద్వారా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిని వినియో గంలోకి తీసుకురాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. మండలంలో కొండల అగ్రహారంలో ఐదు లక్షల రూపాయలతో చెత్త సంపద కేంద్రం నిర్మించారు. దీనిని మూడేళ్లుగా వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో గ్రామంలోని చెత్తను విశాఖపట్నం రోడ్డు పక్కన వేస్తున్నారు. అయితే ఈ చెత్త వేసే ప్రాంతంలో నివాసాలు ఉండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో పంచాయతీ కార్మికులు చెత్త కుప్పలకు నిప్పు పెట్టారు. చెత్త నుంచి వచ్చే పొగ రోడ్డును కమ్మేయడంతో వాహనదారులు ఊపిరి ఆడక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా చెత్తను ఇళ్ల మధ్య వేయకుండా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రీన్‌టెక్ సీఎస్‌ఆర్ అవార్డులు 2022 ను గెలుచుకున్న గంగవరం పోర్ట్




గాజువాక (విజయభాను న్యూస్): అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రీన్‌టెక్ సీఎస్‌ఆర్ అవార్డు 2022ను 9వ వార్షిక సీఎస్‌ఆర్ ఇండియా అవార్డుల వద్ద గంగవరం పోర్ట్ అందుకుంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, క్రీడలు, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పోర్ట్ కృషి గుర్తిస్తూ పోర్ట్‌కు ఈ అవార్డును గ్రామీణా భివృద్ధి విభాగంలో అందజేశారు. ఈ అవార్డును అస్సాం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ప్రభుత్వ రంగ సంస్థల శాఖామాత్యులు బిమల్ బోరా చేతుల మీదుగా గంగవరం వీపి, డాక్టర్ జ్యోతి డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అస్సాం రాష్ట్ర ప్రభుత్వ రవాణా, ఎక్సైజ్ శాఖా మాత్యులు పరిమల్ బైద్యశుక్లా, అస్సాం కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ అరుప కుమార్ మిశ్రా పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం నిబద్ధతకు, కార్పోరేట్ సామాజిక బాధ్యత, గ్రామీణాభివృద్ధి పరంగా, ప్రజల జీవన ప్రవ ాణాలను మెరుగుపరచడంలో ఈ పోర్ట్ ఎప్పుడూ ముందే ఉంటుంది. పోర్ట్‌మేనేజ్‌మెంట్ ఓ కంప్యూటర్ ల్యాబ్ డిజిటల్ లైబ్రరీని జెడ్‌పీ హెచ్‌ఎస్ గంగవరం వద్ద ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల నైపుణ్యం గణనీయంగా వృద్ధి చేయడంతో పాటుగా డిజిటల్ క్లాస్‌రూమ్స్ వినియోగాన్నీ ప్రోత్సహిస్తుంది. పోర్ట్ పరిశుభ్రతను నిర్వహించడంతో పాటుగా తమ దగ్గరలోని పలు పాఠ శాలల్లో పౌష్టికారహార పథకాలకు మద్దతునందిస్తుంది. గ్రామాలలో నిత్యావసర సదు పాయాలను జీపీఎల్ అభివృద్ధి చేసింది. వీటిలో కమ్యూనిటీ సెంటర్లు రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారు లకు నీటి సదుపాయాలను సృష్టించడం వంటివి ఉన్నాయి. పోర్ట్ మేనేజ్‌మెంట్ ఇప్పుడు యువతను జాతీయ స్థాయిలో ఆడేందుకు సైతం ప్రోత్సహిస్తుంది. అలాగే వారికి ఉపాధి అవకాశాలను సైతం అందిస్తుంది. గంగవరం గ్రామంతో పాటుగా చుట్టుపక్కల గ్రామాలలో కూడా నీటి సదుపాయాలను పోర్ట్ అందించడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా గంగవరం పోర్ట్ మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ‘ ఈ అవార్డు అందుకోవడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. మా సీఎస్‌ఆర్ కార్యక్రమాలను సుదీర్ఘకాలం కమ్యూనిటీకి ప్రయోజనం కలిగించే రీతిలో తీర్చి దిద్దాము. ఇవి స్థిరమైన వృద్ధికి తోడ్పడే రీతిలో ఉంటాయి. సమాజ సంక్షేమం, అభివృద్ధి మాకు అత్యంత ప్రాధాన్యతాంశాలలో ఒకటి. మేము స్థిరంగా ఆ దిశగా కార్యకలాపాలను నిర్వహిస్తు న్నాము. ఈ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో అత్యంత కీల కంగా వ్యవహరించడంతో పాటుగా భవిష్యత్‌ను మార్చడంలో కీలకంగా వ్యవహరిస్తోన్న మా మొత్తం బృందా నికి ధన్యవాదములు తెలియ జేస్తున్నాము’అని అన్నారు.

## ఉభయ రాష్ట్రాల ఐఎన్‌టియుసి అధ్యక్షుడిగా డాక్టర్ సంజీవరెడ్డి




గాజువాక (విజయభాను న్యూస్) హైదరాబాద్ టి ఎస్ ఆర్ టి సి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల ఇంటాక్ 20వ ప్రతినిధుల సమావేశంలో. డాక్టర్ జి.సంజీవరెడ్డి ను ఉభయ రాష్ట్రాల ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ జి.సంజీవరెడ్డి కు విశాఖపట్నం ఐఎన్టీయూసీ నాయకులు కాకర్లపూడి వరాహ నరసింహ రాజు. బో గ విల్లి నాగభూషణం, నీరుకొండ రామచంద్ర రావు, గంధం వెంకట్రావు, రామచంద్రమూర్తి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

2023 ఫిబ్రవరిలో ఢిల్లీలో జరగబోవు అఖిలభారత ఐ ఎన్ టి యు సి ప్లీనరీ సమావేశంలో అఖిలభారత ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడిగా ఎన్నుకోవటానికి ముందుగా ఆయా రాష్ట్రాల్లో అధ్యక్షుడిగా ఎన్నిక కావలసి ఉంది.

ప్లీనరీలో జరగబోవు అధ్యక్ష ఎన్నికలలో కూడా సంజీవరెడ్డి ఎన్నిక అవుతారని ఆశిస్తూ, అభినందించడం జరిగిందని జిల్లా ఇంటాక్ ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం తెలిపారు.

# టాయిలెట్ సదుపాయం కల్పించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన విద్యార్థినిలు



సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయ భాను న్యూస్) : అరకులోయ మండల కేంద్రంలో గల మహిళ కళాశాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ విద్యార్థుల శుక్రవారం రోడ్డెక్కారు. తమ కాలేజీలో టాయిలెట్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ అరకు నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు రహదారిని స్తంభింపచేశారు కళాశాలలో పెరిగిపోయిన సమస్యల పరిష్కారానికి అధికారులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ఎన్నిసార్లు తాము విన్నవించుకున్నా పరిష్కరించడం లేదని అందుకే రోడ్డెక్కాల్సి వచ్చిందని విద్యార్థులు పేర్కొనారు . విద్యార్థుల ధర్నాకు పెదలబడు మేజర్ పంచా యతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, పాలకవర్గం పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపరు విద్యార్థుల ధర్నా చేస్తున్న ప్రాంతానికి వచ్చి విద్యార్థులకు సపోర్టుగా ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా దాసు బాబు మాట్లాడుతూ ఉమెన్స్ కాలేజీలో ఉన్న సమస్యలపై తాను పూర్తిగా అధ్యయనం చేశానని రెండు మూడు సార్లు కాలేజీ సందర్శించి ప్రిన్సిపాల్ తో కూడా ఈ సమస్యలపై చర్చించారని తెలిపారు ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐ టి డి ఏ పి ఓ రోణంకి గోపాలకృష్ణ కు కూడా విన్నవించడం జరిగిం దనారు పరిష్కారం లభించలేదని తెలిపారు. ఈ కాలేజీలో టాయిలెట్ల నిర్మాణానికి పంచాయతీ నుంచి నిధులు ఇవ్వాలని గతంలో నిర్ణయం తీసుకున్నది మాట వాస్తవమేనని రాష్ట్ర ప్రభుత్వం తీరుతో తమ ఆర్థిక పరిస్థితి అధోగతిలో పోయిందని తమ పంచాయతీకి వచ్చినటువంటి 14, 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభు త్వమే దారి మళ్ళించడం వలన ఈ కళాశాలకు సాయం చేయాలని పరిస్థితి అయిందని ఆయన వాపోయారు. సమస్యల పరిష్కారం కృషి చేయాల్సినటువంటి ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లనే విద్యార్థులు రోడ్డు ఎక్కారని ఆయన తెలిపారు. విద్యార్థుల రోడ్డు ఎక్కేలాంటి పరిస్థితులు కళాశాలలో ఉన్నాయంటే అధికారులు ఎంత అప్రమత్తంగా ఉండాల్సింది అర్థం చేసుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా అనంతరం తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వితపత్రాన్ని విద్యార్థులు తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిధులను తీసుకురాలేని ఎమ్మెల్యే ద్వారంపూడి

## - మేయర్ తీరు పాలక వర్గానికి అవమానకరం -మాజీ మేయర్ పావని



కాకినాడ (విజయభాను న్యూస్) : కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గడిచిన మూడేళ్ల కాలంలో కార్పొరేషన్ నిధులతోనే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, ఈ కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులను తీసుకురావడంలో విఫలం అయ్యారని అలాగే కాకినాడ నగర మేయర్ సుంకర శివ ప్రసన్న వ్యవహరిస్తున్న తీరు పాలకవర్గానికే అవమానకరంగా ఉందని నగర మాజీ మేయర్ సుంకర పావని అన్నారు. శుక్రవారం జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర పావని విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ సీఎం జగన్కు సన్నిహితుడిగా పేరున్న ద్వారంపూడి కాకినాడ అభివృద్ధికి ఎటువంటి నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకురాకపోగా నగరపాలక సంస్థకు చెందిన నిధులను దుర్వినియోగ పరిచి ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. కోటిపల్లి అప్రోచ్ రోడ్డు కుంగిపోవడంతో 4కోట్ల రూపాయలు, అలాగే ఒక కోటి 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసేందుకు కౌన్సిల్ సమావేశంనకు తీసుకు వస్తున్నారన్నారు. దీనివల్ల ప్రజలపై 5 కోట్ల 20 లక్షలు భారం పడుతుందన్నారు. కాకినాడ నగరంలో ఉన్న పాఠశాలలను ప్రభుత్వంలోకి విలీనం చేసే టప్పుడు ఆస్తులు మాత్రం కార్పొరేషన్కి ఉండేలా, పాఠశాలలను ప్రభుత్వానికి ఇచ్చేం దుకు జీవో తెచ్చామన్నారు. ఇప్పుడు దాన్ని మార్పు చేసేసి ఆస్తులను కూడా ప్రభుత్వానికి ఇచ్చేందుకు కౌన్సిల్లో చర్చకు తీసుకొస్తున్నా రన్నారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వారు కాకినాడలో ఒక స్థలం ఇస్తే తాము ఉచితంగా చెత్త సేకరించుకుంటామన్నారు.

కానీ కౌన్సిల్ 27 కోట్ల రూపాయలతో చెత్త సేకరణ నిమిత్తం మేనేజ్మెంట్కు వేరే వారికి ఇచ్చేందుకు కౌన్సిల్లో మరో అజెండాను తెస్తున్నారన్నారు. అందులో 17 కోట్లు కార్పొరేషన్ నిధుల నుంచే ఇవ్వాలనే అంశంను పెట్టినట్లు ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బందికి, సౌకర్యాలు కల్పించడంతో తమ టిడిపి ప్రభుత్వ హయాంలో 10వ తరగతిలో 96% ఉత్తీర్ణత సాధించగా కాగా నేటి వైసిపి ప్రభుత్వం వసతులు లేకపోవడం వల్ల ఉత్తీర్ణత 50 శాతానికి దిగజారి పోయిందన్నారు.

రాష్ట్రం ఈ మూడేళ్లలో 10 ఏళ్లు ఆర్థికంగా వెనకబడిపోయిం దన్నారు. పురోగతి సాధించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు అయితేనే సాధ్యమని పావని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి మహిళా నాయకులు చాపల ప్రశాంతి, కంచుమర్తి లావణ్య తదితరులు పాల్గొన్నారు..

# నాడు నేడు తో పాఠశాలలకు మహర్దశ

## లుంగపర్తి లో కోటి రూపాయలు భవనానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి విజయభాను న్యూస్ : నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలకు సరికొత్త రూపు సంతరించుకుంటుందని అనంతగిరి ఎంపీపీ శ్రీమతి శెట్టి నీలవేణి అన్నారు.లుంగపర్తి పంచాయతీ కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కోటి ఏడు లక్షల రూపాయల విలువైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి శుక్రవారం ఆమె కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. నాడు నేడు రెండో విడతలో భాగంగా కోటి ఏడు లక్షల రూపాయలు మంజూరు అయిందని పనులను త్వరితగతిన చేపట్టి వినియోగంలోకి తేవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. విద్యా కమిటీలతో నిర్మాణాన్ని చేపట్టిన ఉన్నామని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 16 లక్షల రూపాయలతో నాడు నేడు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ సహకారంతో మండలంలోని నాడు నేడు పనులకు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.అనంతరం ఆమె వాలాసి సచివాలయాన్ని సందర్శించి అక్కడ సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో లుంగపర్తి సర్పంచ్ సన్యాసిరావు ,కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనాపిఎసిఎస్ చైర్మన్ పాడి కృష్ణమూర్తి, దూరు శ్రీను ప్రధానోపాధ్యాయులు పటాసి ప్రసాద్ ఉపాధ్యాయులు ,కృష్ణారావు నరాజి ప్రసాద్, విఆర్వో, పంచాయతీ కార్యదర్శి అయ్యా పాత్రుడు, ట్రైబల్ వెల్ఫేర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?



కుప్పంలో చంద్రబాబు పర్యటన సందర్భంగా టీడీపీ నేతలపై వైసీపీ కార్యకర్తలు దాడిని రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గోడి అరుణ ఖండించారు. కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనను వైసీపీ శ్రేణులు అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆమె మండి పడ్డారు. అడ్డంకులు, విధ్యంసాలకు పాల్పడుతూ చంద్రబాబు పర్యటనను ముందుకు సాగనివ్వడం లేదన్నారు. పేదవాడి ఆకలిని తీర్చడానికి మాజీ సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్ ప్రవేశపెట్టారని ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూయించడం దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. అన్నం పెట్టే అన్న క్యాంటీన్నే ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. అన్న క్యాంటీన్లను ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభిస్తున్న అన్న క్యాంటిన్లను చూసి ఓర్వలేక ధ్వంసం చేశారని ఆమె దుయ్యబట్టారు. కొంతమంది పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా పని చేస్తుండడం దురదృష్టకర మన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?.. రాష్ట్రాన్ని వైసీపీ అతలాకుతలం చేయాలని చూస్తోందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని, అప్పులు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు.కూల్చడం, ధ్వంసం చేయడం, దాడులు చేయడం, తప్పుడు కేసులు పెట్టడం తప్ప ఈ ప్రభుత్వానికి అభివృద్ధి చేతకాదని ధ్వజమెత్తారు పేదలకు పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చలేని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని అరుణ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే ఆఫీసును ఎందుకు కేటాయించడం లేదు?

**అసెంబ్లీ సాక్షిగా మంత్రిని నిలదీసిన ఎమ్మెల్యే అశోక్ మద్దతు నిలిచిన ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు... వాగ్వాదం తమిళసభలో ఆంగ్లంలో నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే అశోక్**

యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతం యానాం ఎమ్మెల్యేగా తాను గెలిచి 15 నెలలు పూర్తవు తున్నప్పటికి ఇప్పటివరకు తనకు ఎమ్మెల్యే కార్యాలయాన్ని కేటాయించకుండా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని శుక్రవారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అసెంబ్లీ లో మంత్రి లక్ష్మీనారాయణను నిలదీసారు. ఈ నేపథ్యంలో ఆయన వాదనకు మిగిలిన సహచర ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సైతం గొంతుకలపడంతో సభ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రత్యక్ష ఎన్నిక ద్వారా గెలిచిన తనకు ఆఫీసు కేటాయించకుండా ఉంటడం పై ఉద్దేశ్యం ఏమిటి అని ప్రశ్నించారు, దీంతో తాము సైతం ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతునిస్తున్నప్పటికీ తమ పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి మంత్రి లక్ష్మీ నారాయణ ఎమ్మెల్యే అశోక్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మీరు కోరిన ప్రదేశంలో నూతన ఎమ్మెల్యే కార్యాలయ భవనాన్ని దశలవారీగా నిర్మాణం చేస్తామని అఆన్నరు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ నూతన భవనం సమస్య కాదని తనకు ఒక నిర్దిష్ట ప్రదేశం ఉంటే తాను ప్రజలనుంచి వినతులను స్వీకరించడానికి అవకాశం ఉంటుందని కాని ఆఫీసు కేటాయించకపోతే రోడ్డుపైనే కూర్చుని సేవ చేయమంటారా అని ప్రశ్నించారు. గతం లో ఎమ్మెల్యే లకి కార్యలయం కేటాయించినట్లు ఇప్పుడు కేటాయించామని ప్రశ్నించారు. గత కొన్ని నెలలు గా కార్యలయం కేటాయించామని అడిగిన కానీ తనకు కేటాయించడానికి వివక్ష ప్రదర్శిస్తున్నారని నిలదీసారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కల్యాణ సుందరం(బిజెపి) ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలకు మద్దతుగా మాట్లాడారు. అన్ని అంశాలల్లో నిరంతరం తమను విస్మరిస్తున్నారని ఆరోపిం చారు. ప్రస్తుత అధికారంలో ఉన్న ఎమ్మెల్యేకు గదిని కేటా యించడం లో సమస్య ఏమిటని మంత్రి లక్ష్మీనారాయణను ప్రశ్నించారు. గెలిచిన ఎమ్మెల్యేకు ఆఫీసు గదిని కేటాయిం చాలని బిజెపి ఎమ్మెల్యేలు కల్యాణ సుందరం, జాన్కుమార్, రిచర్డ్, అశోక్ బాబు, వెంకటేషన్, ఇండిపెండెంట్లు అంగలన్, శివశంకర్ తదితరులుఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కు మద్దతుగా మాట్లాడారు.

# గ్రామ సచివాలయ వ్యవస్థ తో మెరుగైన పాలన

## పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి..



అల్లూరిజిల్లా. విజయభాను. పాడేరు. గ్రామ సచివాలయ వ్యవస్థ రావడంతో ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని దానికి ఓ శాసన సభ్యురాలుగా ఎంతో గర్వపడు తున్నట్టు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం మినుములూరు గ్రామ సచి వాలయాన్ని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో శాసనసభ్యులు పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం స్థాపించిన దగ్గర నుంచి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన పాలనకు తెర తీశారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ తలుపుతట్టు మరి ఇవ్వాలని ఉద్దేశంతోనూ, పాలన ప్రజలకు మరింత చేరువు చేయాలన్న లక్ష్యంతోనూ గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చారని ఆమె పేర్కొన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వలన ప్రజలు అధికారులతో సమన్వయం కావడానికి మరింత అవకాశం ఏర్పడిందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నరసింగ రావు గారు, మినుములూరు సర్పంచ్ చిట్టెమ్మ గారు , ఎంపీటీసీ సత్యనారాయణ పాత్రుడు గారు, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు గారు, ఎంపీపీ రత్నకుమారి గారు, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయిత్రీ, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు మోసం చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం

## సరసపాడులో బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అనంతగిరి, విజయభాను న్యూస్ : అరకు లోయ నియోజక వర్గం హుకుం పేట మండలం దుర్గం పంచాయతీ సరసపాడు గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరి జన నిరుద్యోగులకు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మోసం చేసిందని డిఎస్సీ నోటిఫికేషన్ చేసి ఖాళీ ఉన్న పోస్టులను చూపించలేదని ఏజెన్సీ లో 800పై చిలుకు పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని ఐతే ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా ఖాళీ చూపించకుండా నిరుద్యోగులకు మోసం చేస్తుంది అని ప్రభుత్వ లెక్కలు తప్పులు తడకలు ఉన్నాయని అసలు ప్రభుత్వం ఉందో లేదో తెలియని దుస్థితి గిరిజన నిరుద్యోగుల్లో ఉందని ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా పోస్టులు భర్తీ చేస్తాం అని ఎన్నికల హామీ ఇచ్చారని ఎన్నికల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు రెగ్యులర్ చేస్తాం అని హామీ ఇచ్చారని రెగ్యులర్ కాదు కదా ఉద్యోగ భద్రత కల్పించ లేని విధంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉంది అని పథకాలలో కొంత మంది కే హర్పులు గా చేసి హార్భటం చేసుకుంటుంది అని ఏ గ్రామంలో వెళ్లిన పెన్షన్ రేషన్ కార్డు అమ్మఒడి సమస్యలు అధికంగా ఉన్నాయి అని ఇష్టారాజ్యంగా నిత్యావసర సరుకుల ధరలు పెంచు తున్నారని వైఎస్సార్సీపీ ప్రభుత్వం పై ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కై పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తూనే ఉద్యోగ అవకాశాలు వస్తాయని గత తెలుగు దేశం ప్రభుత్వం హయంలోనే స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా అధిక సంఖ్యలో పోస్టులు తియ్యడం జరింగింది అని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు తెలుగు దేశం ప్రభుత్వం హయంలోనే జీతాలు పెంచడం జరిగింది అని ఈ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పై రోజు రోజుకి ప్రజా వ్యతిరేక పెరుగుతుంది అని భవిష్యత్తు తెలుగు దేశం పార్టీ ది అని టీడీపీ గెలుపుకు ప్రజలందరూ టీడీపీ కి ఓటు వేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో...

మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట పార్టీ ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం మాజీ జెడ్పీటీసీ సుబ్బారావు మాజీ %+జజ% చైర్మన్ శెట్టి లక్ష్మణుడు దుర్గం మాజీ ఎంపీటీసీ బాలన్న బాకురు సర్పంచ్ వెంకట రమణ రాజు తాడిపుట్టు సర్పంచ్ లక్ష్మయ్య బొడ్డపుట్ సర్పంచ్ అర్చులమ్మ దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి మాజీ సర్పంచ్ వెంకటరావు రాప మాజీ సర్పంచ్ అప్పలనాయుడు మాజీ వైస్ సర్పంచ్ అశోక్ పాక్స్ సొసైటీ మాజీ డైరెక్టర్ బోయిన కర్రిబాబు సీనియర్ నాయకులు పాడి బలాన్న సమరెడ్డీ కొండలరావు పార్టీ అధ్యక్షులు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు బిడ్డ లక్ష్మణ్ నరేంద్ర శివసాగర్ మురళి బేసు అప్పలనాయుడు ప్రసాద్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే ఆర్థిక పురోగతి..





చేస్తుంది. అంతేకాదు.. పార్లే ఫ్యూచర్ ఇనిస్టిట్యూట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనున్నారు అని సీఎం జగన్ వెల్లడించారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీల బ్యాన్ తొలి అడుగుగా అభివర్ణించిన సీఎం జగన్.. 2027 కల్లా ఏపీని ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్‌గా మారుస్తామని ప్రకటించారు. ప్లాస్టిక్ నుంచి రీసైక్లింగ్ నుంచి తయారు చేసిన షూస్, కళ్ల జోడులను స్వయంగా ఆయన చూపించారు.

రీసైక్లింగ్ ద్వారా తయారు చేసిన కళ్లజోడును పెట్టుకున్న సీఎం జగన్

ప్లాస్టిక్ కాలుష్యం నియంత్రణలో భాగంగా.. ఏపీలో ఇక నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై బ్యాన్ ప్రకటించిన సీఎం జగన్.. గుడ్డలతో చేసిన ఫ్లెక్సీలకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఇక పర్యావరణాన్ని రక్షిస్తూనే.. ఆర్థిక పురోగతి సాధించాలన్నారాయన. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు నాలుగు వేల చెత్త సేకరణ వాహనాలను ఏర్పాటు చేశాం అని సీఎం జగన్ తెలిపారు. అనంతరం ఎంవోయూ (Memorandum of Understanding) పై సంతకాలు జరిగాయి. ఇప్పటికే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలు అవుతున్న విషయం తెలిసిందే.

**పర్యావరణ పరిరక్షణ దిశగా...**

పర్యావరణం, ఎకానమీ రెండూ కూడా నాణేనికి రెండు కోణాలు. పర్యావరణాన్ని పరిరక్షించకపోతే.. మనకు మనుగడ ఉండదు. సుస్థిరత, సమగ్రత అన్నవి మన ప్రధాన లక్ష్యాలు. మనం స్వల్పకాలిక లక్ష్యాల కోసం రాజీపడితే.. దీర్ఘకాలికంగా మనుగడ సాగించలేం. అందుకే మన ప్రభుత్వం మానవ, ఆర్థిక వనరులతో ఈ దిశలోనే సుస్థిర ప్రగతి కోసం ప్రయత్నిస్తోంది. అదే సమయంలో పర్యావరణాన్ని, ప్రకృతిని కూడా పరిరక్షిస్తోంది. దాన్ని రాబోయే తరాల ఉత్తమ భవిష్యత్తుకు కూడా అందించాలి. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమం...ఆ దిశగా ఏం చర్యలు తీసుకుంటున్నాం, దీన్ని ఎలా సాధించాలన్నదే ముఖ్యమైన అంశం.

మనముందు సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలివి. గత కొన్ని నెలలుగా చూస్తే... ప్రభుత్వం క్లాప్ కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. అక్టోబరు 2, 2021న క్లాప్ ప్రోగ్రాం ప్రారంభించింది. 4097 చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించింది. గ్రామ, వార్డు సచివాలయాల కేంద్రంగా ఈకార్యక్రమాలను ప్రారంభించాం. దీనివల్ల గ్రామాల్లో చెత్త సేకరణ 22 శాతం నుంచి 62 శాతం పెరిగింది. 100 శాతం సేకరణ లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. వాస్తవాలు తెలుసుకోవాలి.

అయితే కొన్ని వాస్తవాలను కూడా మనం తెలుసుకోవాలి. భూమి మీద మనకు లభించే ఆక్సిజన్‌లో 70 శాతం మెరైన్ ప్లాంట్స్ నుంచే వస్తోంది. అంటే మన రెయిన్ ఫారెస్ట్ నుంచి కేవలం 28 శాతం ఆక్సిజన్ మాత్రమే లభిస్తోంది. అంటే ఫైటో ప్లాంక్టన్, కెల్ప్, ఆల్గల్ ప్లాంక్టన్ వంటి ప్లాంట్స్ కిరణజన్యసంయోగక్రియలో ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ ఫైటో ప్లాంక్టన్‌లో ముఖ్యమైనది ప్లో క్లోరో కాకస్. వాతావరణంలోకి అత్యధిక ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్ ఇది. చాలా కొద్ది మందికి మాత్రమే అవగానహన ఉన్న వాస్తవాలు ఇవి. వీటిని మనం తెలుసుకోవాలి. ఈ వాస్తవాలు తెలుసుకున్న మీదట... మనం మన పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి.

**స్థిరమైన పరిష్కారం దిశగా- ఏపీ**

రాష్ట్రంలోనూ, దేశంలోనూ కూడా సముద్ర గర్భంలో కూడా ప్లాస్టిక్ కనిపిస్తున్న పరిస్థితులు. బహుశా ప్రపంచంలో కూడా చాలా చోట్ల ఇలాంటి పరిస్థితి ఉన్న నేపథ్యంలో.. వీటికి ఒక స్థిరమైన పరిష్కారం వెదికే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అడుగులు ముందుకు వేస్తోంది. ఇందులో భాగంగానే ఏపీ ప్రభుత్వం రెండు కంపెనీలను భాగస్వాములుగా ఆహ్వానించింది. ఒకటి గ్లోబల్ అలయెన్స్ ఫర్ సస్టైనబుల్ ప్లానెట్ వర్క్స్(జీఏఎస్‌పి) కాగా, రెండోది పార్లే ఫర్ ది ఓషన్స్ కంపెనీతో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భాగస్వామ్యం అయింది. గ్లోబల్ అలయెన్స్ ఫర్

సస్టైనబుల్ ప్లానెట్ వర్క్స్ ఏం చేస్తారంటే... భాగస్వామ్యులను ఎంపిక చేయడం,

ఆలోచనలను రూపొందించడం, ఆర్థిక వనరులను సమకూర్చడంలో కీలకంగా వ్యవహరిస్తూ.. పర్యావరణ హితమైన మార్పులు కోసం కృషి చేస్తారు.

పార్లే కంపెనీ ప్రతినిధిగా సెరిల్ మాట్లాడుతూ... కొన్ని విషయాలు చెప్పారు. నేను చూపిస్తున్న ఈ బూటు రీసైకిల్డ్ ప్లాస్టిక్ నుంచి తయారవుతుంది. ప్రఖ్యాత స్పోర్ట్స్ కంపెనీ ఆడిడాస్ బ్రాండ్‌తో ఇది మార్కెట్‌లోకి విడుదల అవుతుంది. అందమైన బ్యాగుల దగ్గర నుంచి కంటి అద్దాల వరకూ... రీసైకిల్డ్ ప్లాస్టిక్ నుంచి తయారవుతున్నాయి. ఇవన్నీ పార్లే ఫర్ ఓషన్ వర్క్స్ సంస్థ తయారు చేస్తుంది. వీళ్లకు ప్రపంచంలోనే ప్రఖ్యాత గాంచిన కంపనీలు మెర్సిడెస్ బెంజ్, లూయిస్ విట్టన్, ఆడిడాస్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి కంపెనీలతో వ్యాపారం ఉంది. వారికి కావాల్సిన

ఉత్పత్తులను పార్లే సంస్థే డిజైన్ చేసి, తయారు చేసి ఇస్తోంది. ప్లాస్టిక్ రహితంగా మారనున్న ఏపీ ముఖ్యచిత్రం ఈ పార్లే ఓషన్ వర్క్స్‌కు చెందిన సిరిల్, గ్లోబల్ అలయెన్స్ వీళ్ల సహకారంతో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం. ప్లాస్టిక్ లేని రాష్ట్రంగా, ప్లాస్టిక్ ఫ్రీ ఏపీగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం.

విశాఖపట్నంలో పార్లే ఫ్యూచర్ ఇనిస్టిట్యూట్ విశాఖపట్నంలో పార్లే ఫ్యూచర్ ఇనిస్టిట్యూట్ రాబోతుంది. ఇది దేశంలోనే కాదు ప్రపంచానికే దిక్సూచిగా తయారవుతుంది. అత్యాధునిక పద్ధతుల్లో కొత్త మెటీరియల్‌ను కనుక్కుంటారు. దానికి సంబంధించిన పరిశోధన ఇక్కడ జరుగుతుంది. అదే విధంగా ప్లాస్టిక్ వ్యర్థాలతో బూట్లు, అద్దాలు వంటి మెటీరియల్ తయారు చేసే రీసైక్లింగ్ మరియు అప్ సైక్లింగ్ హబ్ కూడా ఏపీలో ఏర్పాటవుతోంది. దీని వల్ల రానున్న ఆరేళ్లలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నాయి. అంతే కాకుండా స్థానికంగా ఉద్యోగాలు కల్పన ఒక అంశం అయితే మరొక అంశం రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. వాళ్లందరూ ఇందులో భాగస్వామ్యులవుతారు. అంతిమంగా ఆంధ్రరాష్ట్రంలో ప్లాస్టిక్‌ను నిర్మూలించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాను.




క్లాత్ ఫ్లెక్సీల దిశగా...



నేను విశాఖనగరంలో కారులో వస్తున్నప్పుడు చాలా చోట్ల ఫ్లెక్సీలు కనిపించాయి. కలెక్టర్ గారిని అడిగాను. ప్లాస్టిక్ నిర్మూలించే కార్యక్రమానికి వచ్చినప్పుడు ఈ ఫ్లెక్సీలు ఏంటని అడిగాను. తాను కూడా కొన్ని జాగ్రత్తులు తీసుకున్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీలు కాదు బట్టతో తయారు చేసినవి అని చెప్పారు. ప్లాస్టిక్ కంటే బట్టతో చేసిన ఖరీదు ఎక్కువైనా పర్యావరణ హితం అని అవే ఏర్పాటు చేశామన్నారు.

**ప్లాస్టిక్ ఫెక్సీలపై నేటినుంచి నిషేధం..**

ఈ రోజు నుంచి ఆంధ్ర రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధిస్తున్నాం. ఎవరైనా ఫ్లెక్సీలు పెట్టాలంటే కాస్త ఖర్చు ఎక్కువైనా బట్టతో తయారు చేసిన ఫ్లెక్సీలే పెట్టాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్లాస్టిక్‌ని నిర్మూలించే క్రమంలో మొట్టమొదటి అడుగు కింద ఇక్కడ నుంచే పిలుపునిస్తున్నాను. తిరుమలలో ప్లాస్టిక్ రహితంగా ఇప్పటికే చేశారు. అక్కడ మంచి ఫలితాలు కూడా వస్తున్నాయి. ప్లాస్టిక్ బ్యాగులు బదులు గుడ్డ సంచులే వాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మనమంతా కూడా ఆ దిశగా నెమ్మదిగా ఆడుగులు వేస్తూ పోవాలి. ఆ దిశగా ప్రజలందరినీ భాగస్వామ్యులను చేసుకుంటూ.. వారిని కలుపుకుంటూ వారికి అవగాహన కలిగించాలి. అలాగే ప్లాస్టిక్ లేనప్పుడు వాటికి బదులుగా.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అందుబాటులోకి తీసుకువస్తున్నాం. ఒక పద్ధతి ప్రకారం ఏపీని ప్లాస్టిక్ రహితంగా తెస్తూ... 2027 చివరి నాటికి ప్లాస్టిక్ పొల్యూషన్ లేని రాష్ట్రంగా నిలబెట్టడానికి అడుగులు వేస్తున్నాం. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నానని సీఎం వైయస్.జగన్ తన ప్రసంగం ముగించారు.

# 'సాఫ్ట్ స్కిల్స్' సర్టిఫికెట్లు అందజేసిన సీఎం జగన్



**విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి...**

ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా ప్రాథమిక విద్య నుంచి కూడా ఇంగ్లిషు మీడియం ను ప్రవేశపెట్టాం. వీటితో పాటు అమ్మ ఒడి, నాడు-నేడు, విద్యాకానుక, గోరుముద్ద, సంపూర్ణ పోషణం వంటి పథకాలను ప్రాథమిక పాఠశాల విద్యలో అందిస్తున్నాం. విద్యాదీవెన, వసతి దీవెన తదుపరి విద్య వారికి అందిస్తున్నాం. చదువుకునే వారికి అన్నిరకాలుగా సమగ్ర సహాయ సహకారాలు అందిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చింది. పోటీని తట్టుకునేలా %--% పాఠ్య ప్రణాళిక భవిష్యత్తు పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం. ఇంజనీరింగ్, గ్రాడ్యుయేట్ విద్యార్థుల పాఠ్య ప్రణాళికను జాబ్ ఓరియెంటెడ్‌గా తీర్చిదిద్దాం. 10నెలల పాటు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేశాం. జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నాం. బీటెక్ ఆనర్స్ లాంటి కోర్సులను అందిస్తున్నాం.ఉన్నత విద్యా రంగంలో ఈ తరహా మార్పులకు శ్రీకారం చుట్టాం.

పరిశ్రమలకు అవసరమైన విధంగా విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నాం. వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తున్నాం. మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను కూడా అందిస్తున్నాం. దేశంలో తొలిసారిగా అండర్‌గ్రాడ్యుయేషన్ స్థాయిలో 2020-21 నుంచి నాలుగేళ్ల ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టాం. నైపుణ్యాభివృద్ధితో పాటు పరిశోధన దిశగా వీటిని అందిస్తున్నాం.

ఆన్‌లైన్ లెర్నింగ్ కోసం డెవలప్డ్ లెర్నింగ్ మేనేజిమెంట్ సిస్టంను ప్రవేశపెట్టాం. ఇందులో భాగంగా 2500 వీడియో పాఠాలు, 451 ఆడియో బ్రాడ్‌కాస్ట్‌లను కూడా ఎల్‌ఎంఎస్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచాం. ఇండస్ట్రీ-ఇనిస్టిట్యూట్ కనెక్ట్.. ఇంగ్లిషు మీడియం లేకపోతే పిల్లలకు భవిష్యత్తు ఉండదని ప్రాథమిక విద్య నుంచి కూడా ఇంగ్లిషు మీడియం పెట్టాం. పిల్లలను బడికి పంపించాలంటే... తల్లులను చైతన్య పరచాలని వారి కోసం అమ్మ ఒడిని తీసుకు వచ్చాం. వారు

బడులకు పోయేటప్పటికి అక్కడ మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోతే పిల్లలు బడికి పోయినా ఉపయోగం ఉండదనే ఉద్దేశ్యంతో మన బడి - నాడు - నేడుతో మెరుగైన మౌలిక సదుపాయాలను సమకూర్చాం. అలాగే పుస్తకాలు, యూనిఫాం కొనుక్కోవడానికి తల్లిదండ్రులు ఇబ్బంది పడకూడదని... విద్యా కానుక కింద వారి క్కావాల్సినవన్నీ సమకూర్చాం. మిడ్ డే మీల్స్‌క్వాలిటీని పెంచాం. గోరుముద్ద నాణ్యత కూడా పెంచేలా చర్యలు తీసుకున్నాం.

ఇంటర్ అయ్యాక ప్రతి పిల్లాడు కూడా పై చదువులు చదవాలని విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను తీసుకు వచ్చాం. యూనివర్సిటీలో కూడా విద్యాదీవెన, వసతి దీవెన అందుకుంటున్నారు. ఆలస్యం కాకూడదని.. ప్రతి త్రైమాసికానికీ కూడా విద్యా దీవెన ఇస్తున్నాం. క్రమం తప్పకుండా ప్రతి ఏటా రెండుసార్లు వసతి దీవెన ఇస్తున్నాం. ఇవన్నీ ఒకవైపున చేస్తూనే పాఠ్యప్రణాళికలో రూపు రేఖలు మారుస్తున్నాం. చదువుకున్న డిగ్రీకి ఉద్యోగం వచ్చే విధంగా అడుగులు వేశాం. వారి నైపుణ్యాలను పెంచడానికి అన్ని రకాలుగా అడుగులు వేశాం. ఆన్లైన్ ద్వారా సెల్ఫ్ సర్టిఫికేషన్ పెట్టాం. ప్రతి విద్యార్థికీ ఇంటర్న్‌షిఫ్ మాండేట్ చేశాం. ఇవన్నీకూడా కూడా ఎందుకు చేస్తున్నామో ఆలోచన చేయాలి.

ఈ రోజు మైక్రో సాఫ్ట్ సర్టిఫికెషన్ ద్వారా దాదాపు 34వేలమంది పిల్లలకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఇంకా మెరుగు పరుస్తున్నాం. మీ అందరికీ మనస్ఫూర్తిగా మంచి జరగాలని, దేవుడు ఇంకా మంచి చేసే అవకాశం ఇవ్వాలని.. అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ....



సెలవు తీసుకుంటున్నానని సీఎం శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి తన ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి(పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) బూడి ముత్యాలనాయుడు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, టిటిడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.











# సముద్ర తీర ప్రాంతాన్ని కాపాడుకుందాం

## 28 కిలోమీటర్లు 25 వేల మందితో 40 పాయింట్ల సముద్ర తీర స్వచ్ఛత

## రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సముద్ర తీర ప్రాంతాన్ని అందరమూ కాపాడుకుందామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. అమెరికాకు చెందిన పార్లె ఫర్ ది ఓషన్స్ సంస్థతో బీచ్ శుభ్ర పరచే కార్యక్రమంను రామకృష్ణ బీచ్ లో భారీ ఎత్తున శుక్రవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లె సంస్థతో తీర ప్రాంత స్వచ్ఛత పై ఒప్పందం చేసుకుంటున్నట్లు చెప్పారు. సముద్ర తీర ప్రాంతాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో మొట్టమొదటి కార్యక్రమని తెలిపారు. విశాఖలో 25 వేల మందితో 28 కిలో మీటర్ల దూరం 40 పాయింట్లలో మెగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వివరించారు.

రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. పార్లె సంస్థ తో ఒప్పందం చేసుకుంటున్నామని, రీ సైక్లింగ్ ద్వారా వివిధ వస్తువులను తయారు చేస్తారన్నారు. తీర ప్రాంతం అధికంగా ఉన్న రాష్ట్రంగా ఆయన వివరించారు. అందరమూ నగరాన్ని సుందరంగా ఉంచుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకొందామన్నారు. 25 వేల మందితో 28 కిలో మీటర్ల దూరం 40 పాయింట్ల మెగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరమూ తీసుకుంటామన్నారు. సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున మాట్లాడుతూ 25 వేల మందితో 28 కిలో మీటర్ల దూరం 40 పాయింట్ల మెగా సముద్ర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందామన్నారు. పార్లె సంస్థ ప్రతినిధి సిరిల్ మాట్లాడుతూ ఇండియా గొప్ప దేశమని, ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో తీరప్రాంత స్వచ్ఛత కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మనిషి అవయవాలకు నష్టం కలిగిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున, నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, జివిఎంసి కమిషనర్ లక్ష్మిశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి సంపత్ కుమార్, పార్లె ఫర్ ఓషన్స్ సిరిల్ ప్రతినిధి త్రిపాఠి, జిల్లా అధికారులు, జివిఎంసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీచ్ శుభ్ర పరచే కార్యక్రమంలో పాల్గొన్నారు.














# అన్ని వర్గాలను కలుపుకొని విజయం సాధించండి

## - ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు సీఎం జగన్ సూచన



విశాఖపట్నం (విజయభాను న్యూస్): అన్నివర్గాలను కలుపుకుని విజయం సాధించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ పర్యటనలో తనను కలసిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల అభ్యర్థి , బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ కు సూచించారు.శుక్రవారం పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థ పార్లే ఫర్ ది ఓషన్స్ తో ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రిని సీతంరాజు సుధాకర్ మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పట్టభద్రుల ఎన్నికల్లో విజయానికి సుధాకర్ కు పలు సూచనలు చేసారు.

అనంతరం సుధాకర్ మాట్లాడుతూ జనహృదయాలను గెలుచుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్దే తనను గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధిస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని సుధాకర్ అన్నారు. ఈ భేటీ లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఇంచార్జ్ వైవి సుబ్బారెడ్డి ఉన్నారు.

# రుషికొండ బీచ్ క్లీనింగ్‌లో గీతం విద్యార్థులు




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :

విశాఖ నగరపాలక సంస్థ పిలుపు మేరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం తేది: 26-06-2022న రుషికొండ బీచ్ మరియు సాగర్ నగర్ బీచ్ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పెద్దఎత్తున పాల్గొని బీచ్‌లోని ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, వ్యర్థాలను సేకరించి సంచులకు నింపి జివిఎమ్‌సికి అప్పగించారు. పర్యాటకులు బీచ్ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకారం అందించాలని గీతం కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. వ్యర్థాలను తొలిగించి బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులను అరికట్టవచ్చునని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు డాక్టర్ రమణరావు, డాక్టర్ షేక్‌షంషుద్దీన్, డాక్టర్ రాజు, టి.మాలతి, డాక్టర్ మహ్మద్ చిష్టి, డాక్టర్ కె.సురేష్, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com